keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం



# ఏసీడీ బిల్లులు రద్దు చేయాలని

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

# కాంగ్రెస్ ధర్నా

- నుస్తులాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల రాస్తారోకో
- మంత్రి గంగుల కాన్వాయ్ అడ్డగింత
- సీఎం దిష్టిబొమ్మ దహనం
- కాంగ్రెస్ నాయకుల అరెస్టు

కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్

గృహ వినియోగదారులనుండి అక్రమంగా వసూలు చేస్తున్న ఏసీడి బిల్లులను రద్దు చేయాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ముందస్తు వినియోగం దరావత్తు పేరిట వసూళ్లను రద్దు చేయాలని నియోజకవర్గ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి పిలుపుమేరకు నుస్తులాపూర్ రాజీవ్ రహదారిపై వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఏసీడి చార్జీలు వెంటనే తగ్గించాలని సామాన్య ప్రజలపై భారం మోపూతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తరిమికొట్టె రోజులు దగ్గర్లోనే ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఆ భారాన్ని ప్రజలపై మోపడం సరైనది కాదన్నారు.

మిగతా 2 వ పేజీలో..

# ఆగస్ట్ నుంచి వైద్య కళాశాలలో ప్రవేశాలు

## పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

## కళాశాల తాత్కాలిక భవన నిర్మాణ పనులకు భూమిపూజ

కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్

పేద విద్యార్థులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన గొప్ప వరం ప్రభుత్వ వైద్య కళాశాల అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర విత్తన గిడ్డంగుల సంస్థ విత్తన శుద్ది క్షేత్రంలో రూ. 7 కోట్లతో ప్రభుత్వం నిర్మించనున్న వైద్య కళాశాల తాత్కాలిక భవన నిర్మాణ పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ లో రెండు ప్రైవేట్ వైద్య కళాశాలలు ఉన్నా నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మించాలని ఆలోచనతో ముఖ్యమంత్రి కెసిఆర్ కరీంనగర్ జిల్లాకు వైద్య కళాశాల మంజూరు చేశారని అందుకు కరీంనగర్ జిల్లా ప్రజల పక్షాన ముఖ్యమంత్రికి, వైద్య శాఖ మంత్రి హరీష్ రావు కు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నానని అన్నారు.



భూమిపూజ చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్

మిగతా 2 వ పేజీలో..

# ఆడపిల్లలు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి

- జిల్లా జడ్జి ప్రతిమ
- కలెక్టరేట్‌లో జాతీయ బాలిక, శిశు దినోత్సవం



ప్రతిజ్ఞ చేస్తున్న జడ్జి ప్రతిమ, కలెక్టర్, అదనపు కలెక్టర్, సీపీ , ఇతర శాఖల అధికారులు

కరీంనగర్, కెరటం న్యూస్

ఆడపిల్లలందరూ భయంతో కాకుండా పరిణితి చెందిన మనసుతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా జడ్జి బి ప్రతిమ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ బాలిక, శిశు దినోత్సవం-2023 కార్యక్రమం లో జిల్లా జడ్జి ముఖ్యఅతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సాధారణ మద్యతరగతి కుటుబంలో పుట్టిన నలుగురు ఆడపిల్లలు గా పుట్టిన వారి కుటుంబంలో ఆ కాలంలోనే కట్నం అనే ప్రస్తావన లేదని, పెళ్లై ఇద్దరు పిల్లల తరువాత లా ను పూర్తిచేసి ఈ స్థానానికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. అమ్మాయిలు అనగానే తల్లితండ్రులు వారి చదువు, పెళ్లిలకు ఎంతఖర్చు అవుతుందని బేరిజు వేసుకోకుండా, వారి భవిష్యత్తు ను వారు తీర్చిదిద్దుకునే స్వేచ్చను వారికి ఇవ్వాలని అన్నారు.

మిగతా 2 వ పేజీలో..

# దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

- ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ రాష్ట ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి
- లేని పక్షంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీనుంచి ప్రత్యేక మిషన్లు ఏర్పాటు చేస్తాం




వివరాలు 2 పేజీలో..

# పాఠశాలలను ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉంచాలి

కరీంనగర్, కెరటం న్యూస్

మన ఊరు మనబడి, మనఊరు మనబస్తి కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పునరుద్దరణ పనులను ఈ నెల 28 లోగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. . మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధిహామి, మన ఊరు మనబడి, మనఊరు మనబస్తి పనులపై పంచాయితీరాజ్, సాంఘీక సంక్షేమ శాఖ, మున్సిపల్ మరియు విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో 30 ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన పనులను అన్ని వసతులతో అద్భుతంగా తీర్చిదిద్దాలని, పనులను జనవరి 28 లోగా పూర్తిచేయాలని సూచించారు. కార్యకమ్రంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కంటివెలుగుతో దృష్టి లోపాలు దూరం చేసుకోండి

కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్

కంటివెలుగు శిబిరాల ప్రజలు వారి దృష్టి లోపాలను దూరం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో కంటి వెలుగు రెండవ దశ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ప్రారంభించారు. ఇట్టి పరీక్షా శిబిరం ద్వారా కలెక్టరేట్లోని అందరు ఉద్యోగస్తులు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకొవాలని, ఈ శిబిరాలలో దృష్టి లోపం ఉన్నట్లుగా గుర్తించిన వారికి వెంటనే శిబిరంలోనే రీడింగ్ కళ్లద్దాలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ %యిబజవతీఋ% కలెక్టరేట్ లోని ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీడీ బిల్లులు రద్దు చేయాలని ధర్నా

మొదటి పేజీ తరువాయి ..

ప్రభుత్వం వెంటనే ఏసిడి చార్జీలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది అన్నారు. అనంతరంర్యాలీగా వెళ్లిన కాంగ్రెస్ నాయకులు విద్యుత్ ఏడి ప్రశాంత కు వినతిపత్రం అందజేశారు. తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్, ఆఫీసు ఇంచార్జి గోపు మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎలుక పెల్లి సంపత్, పొలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గౌస్ పాషా, మాచర్ల అంజయ్య, పులి కృష్ణ, బోయిని కృష్ణబాబు, గొట్టేముక్కల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే ఏసిడి చార్జీలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది అన్నారు. అనంతరంర్యాలీగా వెళ్లిన కాంగ్రెస్ నాయకులు విద్యుత్ ఏడి ప్రశాంత కు వినతిపత్రం అందజేశారు. తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్, ఆఫీసు ఇంచార్జి గోపు మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎలుక పెల్లి సంపత్, పొలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గౌస్ పాషా, మాచర్ల అంజయ్య, పులి కృష్ణ, బోయిని కృష్ణబాబు,


ఏఈకి వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

గొట్టేముక్కల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి గంగుల కాన్వాయ్ అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు**

కాంగ్రెస్ నాయకులు రాజీవ్ రహదారి పై ధర్నా చేస్తున్న క్రమంలో భారీగా ట్రాఫిక్ జామ్ అవ్వగా, మంత్రి గంగుల కమలాకర్ దాదాపు 20నిమిషాల పాటు ట్రాఫిక్ లో చిక్కుకున్నారు. కాన్వాయ్ ను గమనించిన నాయకులు మంత్రి వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కార్యకర్తలకు తోపులాట జరగ్గా పలువురికి గాయాలయ్యాయి.

**కాంగ్రెస్ నాయకుల అరెస్టు**

మంత్రి గంగుల కమలాకర్ కాన్వాయ్ ను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులను ఎల్ఎండి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలోతిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, ఆఫీసు ఇంచార్జి గోపు మల్లారెడ్డి, పొలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గౌస్ పాషా, మాచర్ల అంజయ్య ఉన్నారు.


సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

# ఆగస్ట్ నుంచి వైద్య కళాశాలలో ప్రవేశాలు


మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

మొదటి పేజీ తరువాయి ..

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తో పలు దశల్లో కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు వీలైనంత త్వరగా వైద్య కళాశాల పనులు ప్రారంభించి ప్రవేశాల కోసం సిద్ధం చేయాలని విత్తన శుద్ధి క్షేత్రంలో గోదాం లో తాత్కాలిక భవన నిర్మాణానికి 7 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని తెలిపారు. విత్తన శుద్ధి క్షేత్రంలో మొత్తం నాలుగు గోదాం లతో పాటు 20 ఎకరాల స్థలాన్ని వైద్య కళాశాల కోసం కేటాయించడం జరిగిందని అన్నారు. నాలుగు గోదాముల్లో తరగతి గదులు, లైబ్రరీ, అనాటమీ ల్యాబ్, బయో కెమిస్ట్రీ ల్యాబ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిసియోలజీ, అడ్మినిస్ట్రేషన్, బ్లాక్ తాత్కాలిక భవన నిర్మాణ పనులు చేపట్టి ఆగస్టు నెలలో 100 మంది విద్యార్థులతో ప్రవేశాలు ప్రారంభించనున్నమని మంత్రి తెలిపారు. రెండు నెలల్లో తాత్కాలిక భవన నిర్మాణ పనులు ఆగస్టు లోపు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ పర్యవేక్షిస్తారు అని తెలిపారు. శాశ్వత భవన నిర్మాణం ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, టెండర్ పూర్తి కాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు గారితో భూమి పూజ పనులు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ వై.సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు , డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపా రాణీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రత్నమాల, తహసిల్దార్ లక్ష్మీ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కార్పొరేటర్లు , కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి ..

ఆడపిల్లలు చిన్నతనంలో ప్రేమ పేరుతో వారి భవిష్యత్తును నాశనం చేసుకోకుండా పరిణితితో మెదలాలని సూచించారు. ప్రస్తుత సభ్యసమాజం కడుపులో ఉన్నది ఆడపిల్ల లేక మగపిల్లాడా అని తెలుసుకునే స్థాయి నుండి పుట్టాల్సింది ఆడపిల్ల లేక మగపిల్లాడ అని నిర్ణయించుకునే స్థాయికి దిగజారుతుందని, అలాంటివి నిరోదించాడానికి పిసిపిఎన్డిటి చట్టం-1971 ని అమలులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఆడపిల్లలందరు రేపటి మీ భవిష్యత్తును భయంతో కాకుండా పరిణితి చెందిన మనస్సుతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని, సమాజంలో ఆడపిల్లలు, మగపిల్లలు ఇద్దరు సమానమే అనే సందేశాన్ని ఆశా, అంగన్ వాడి సిబ్బందితో పాటు అందరు వారి బాధ్యతగా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, ఆడపిల్లలు ప్రతి పనిలో, అన్ని విభాగాలలో సమానంగా నిలుస్తున్నారని, వారి హక్కులను గౌరవించి వారికి సముచిత స్థానాన్ని కల్పించాలని సూచించారు. గతంలో బ్రూణహత్యలు అధికంగా ఉండేవని, కాని మారుతున్న పరిస్థితులు, కఠినమైన చట్టాల



అంగన్‌వాడీ కార్యకర్తలకు బట్ట సంచులు అందిస్తున్న జడ్జి, కలెక్టర్

అమలుతో ప్రజల్లో చైతన్యం వచ్చిందని, తల్లితండ్రులు, సమాజం ఆడపిల్ల పుట్టిందని బాధపడే స్థాయి నుండి ఆనందంగా ఉంటున్నప్పటికి, రెట్టింపు సంతోషం మెదిలే రేపటి రోజులు కూడా రావాలని అన్నారు. జిల్లాలోను అనిమియా ముక్త్ కరీంనగర్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మహిళల్లో రక్తహీనతను గుర్తించి వారికి సరైన సమయంలో సరైన వైద్యసహాయాన్ని అందిండంలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు ఆశా, అంగన్ వాడి లతో పాటు ఇతర అధికారులకు ఎంతో కృషిచేశారని వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. మహిళలు సరైన ఆరోగ్యాన్ని సాధించినప్పుడే అనుకున్న విజయాలను సునాయాసంగా సాధించగలుగుతారని అన్నారు. మహిళలతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా. న్యాయసేవాదికార సంస్థ కార్యదర్శి సుజయ్, పోలీస్ కమీషనర్ వి. సత్యనారాయణ, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్, జడ్పి సిఈఓ ప్రియాంక, బాలల హక్కుల కమీషన్ రాష్ట్ర సభ్యురాలు శోభారాణి, బాలల హక్కుల కమిటి జిల్లా చైర్పర్సన్ దనలక్ష్మీ, జిల్లా వైద్యాధికారి జువేరియా, జిల్లా సంక్షేమాధికారి సబిత, డాక్టర్లు, ఆశా వర్కర్లు, సర్పంచులు పాల్గోన్నారు.

# దోమల నివారణకు చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న అంబటి బోజిరెడ్డి

మొదటి పేజీ తరువాయి ..

మంగళవారం కరీంనగర్ లో ఉత్తర తెలంగాణ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడు అవార్డులు వచ్చినాయి అని పేపర్లలో వేయించుకొని గొప్పులు చెప్పుకోవడం సమంజసం కాదని. కరీంనగర్ ను ఎక్కడ చూసినా ఎక్కడ చెత్త అక్కడే ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్టు నిర్లక్ష్యంతో పడి ఉన్న డ్రైనేజీ లు స్మార్ట్ సిటీల కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్న అక్కడే పడి ఉన్న డ్రైనేజీ నిర్మాణాలు గిపోయాయి. ఏనుగు దున్నపోతుల ఉన్న దోమలు మనుషుల రక్తాన్ని పీల్చేస్తున్న ఏమాత్రం కూడా మున్సిపల్ కార్పొరేషన్ మార్కింగ్ అనేది చేయకుండా దోమల మందు కొట్టకుండా నిర్లక్ష్యం చేయడం పద్ధతి కాదని హెచ్చరించారు. వెంటనే పనులు చేయకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. రెండు రోజులలో మార్గింగ్ చేయడం తనకు చేతకాదు అంటే గనక ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పక్షాన మార్గింగ్ మిషన్ తీసుకొచ్చి దోమల మందు కొట్టిస్తామని ఆయన హెచ్చరించారు. వేలకు వేలు టాక్సీలు వేయించుకుంటు, ప్రజలను దోచుకుంటునారె కానీ ప్రజల ఆరోగ్యం పరిస్థితిలో బాగా లేనప్పుడు ఎక్కడి నుండి డబ్బులు కడతారని ఆలోచించాల్సిన బాధ్యత మీదని ఆయన మేయర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారంనాడు పక్కా సమాచారంతో దాడులు జరిపి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.4కిలోల గంజాయిని పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ లోని రాంగర్ ప్రాంతంలో ఉంటున్న ల్యాదవ్ నవకాంత్ (19), గన్నేరువరం మండలం చొక్కారావుపల్లికి చెందిన అనాడి శివారెడ్డి (19)లు మంగళవారం నాడు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలలనీలో గల విద్యుత్ ట్రాస్మారర్ వద్ద అదుపులోకి తీకున్నారు. వారి వద్ద నుండి 1.4కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్లు, హెరీండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం త్రీటౌన్ పోలీసుకు అప్పగించారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి జె విజయసారధి ఆధ్వర్యంలో జరిగిన ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, రవి కుమార్, ఎస్ఐలు సాంబమూర్తి, నర్సింహారావు, రఘుపతిలతో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు..

# ఏసీడీ బిల్లులు రద్దు చేయాలని ధర్నా

మొదటి పేజీ తరువాయి ..

ప్రభుత్వం వెంటనే ఏసిడి చార్జీలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది అన్నారు. అనంతరంర్యాలీగా వెళ్లిన కాంగ్రెస్ నాయకులు విద్యుత్ ఏడి ప్రశాంత కు వినతిపత్రం అందజేశారు.తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్, ఆఫీసు ఇంచార్జి గోపు మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎలుక పెల్లి సంపత్, పొలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గౌస్ పాషా, మాచర్ల అంజయ్య, పులి కృష్ణ, బోయిని కృష్ణబాబు, గొట్టేముక్కల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే ఏసిడి చార్జీలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది అన్నారు. అనంతరంర్యాలీగా వెళ్లిన కాంగ్రెస్ నాయకులు విద్యుత్ ఏడి ప్రశాంత కు వినతిపత్రం అందజేశారు. తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్, ఆఫీసు ఇంచార్జి గోపు మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎలుక పెల్లి సంపత్, పొలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గౌస్ పాషా, మాచర్ల అంజయ్య, పులి కృష్ణ, బోయిని కృష్ణబాబు,



**ఏఈకి వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు**

గొట్టేముక్కల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి గంగుల కాన్వాయ్ అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు**

కాంగ్రెస్ నాయకులు రాజీవ్ రహదారి పై ధర్నా చేస్తున్న క్రమంలో భారీగా ట్రాఫిక్ జామ్ అవ్వగా, మంత్రి గంగుల కమలాకర్ దాదాపు 20నిమిషాల పాటు ట్రాఫిక్ లో చిక్కుకున్నారు. కాన్వాయ్ ను గమనించిన నాయకులు మంత్రి వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కార్యకర్తలకు తోపులాట జరగ్గా పలువురికి గాయాలయ్యాయి.

**కాంగ్రెస్ నాయకుల అరెస్టు**

మంత్రి గంగుల కమలాకర్ కాన్వాయ్ ను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులను ఎల్ఎండి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలోతిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, ఆఫీసు ఇంచార్జి గోపు మల్లారెడ్డి, పొలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గౌస్ పాషా, మాచర్ల అంజయ్య ఉన్నారు.



**సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు**

# ఆగస్ట్ నుంచి వైద్య కళాశాలలో ప్రవేశాలు



**మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్**

మొదటి పేజీ తరువాయి ..

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తో పలు దఫల్లో కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు వీలైనంత త్వరగా వైద్య కళాశాల పనులు ప్రారంభించి ప్రవేశాల కోసం సిద్ధం చేయాలని విత్తన శుద్ధి క్షేత్రంలో గోదాం లో తాత్కాలిక భవన నిర్మాణానికి 7 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని తెలిపారు. విత్తన శుద్ధి క్షేత్రంలో మొత్తం నాలుగు గోదాం లతో పాటు 20 ఎకరాల స్థలాన్ని వైద్య కళాశాల కోసం కేటాయించడం జరిగిందని అన్నారు. నాలుగు గోదాముల్లో తరగతి గదులు, లైబ్రరీ, అనాటమీ ల్యాబ్, బయో కెమిస్ట్రీ ల్యాబ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిసియోలజీ, అడ్మినిస్ట్రేషన్, బ్లాక్ తాత్కాలిక భవన నిర్మాణ పనులు చేపట్టి ఆగస్టు నెలలో 100 మంది విద్యార్థులతో ప్రవేశాలు ప్రారంభించనున్నమని మంత్రి తెలిపారు. రెండు నెలల్లో తాత్కాలిక భవన నిర్మాణ పనులు ఆగస్టు లోపు పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ పర్యవేక్షిస్తారు అని తెలిపారు. శాశ్వత భవన నిర్మాణం ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, టెండర్ పూర్తి కాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు గారితో భూమి పూజ పనులు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ వై.సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు , డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపా రాణీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రత్నమాల, తహసిల్దార్ లక్ష్మీ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కార్పొరేటర్లు , కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి ..

ఆడపిల్లలు చిన్నతనంలో ప్రేమ పేరుతో వారి భవిష్యత్తును నాశనం చేసుకోకుండా పరిణితితో మెదలాలని సూచించారు. ప్రస్తుత సభ్యసమాజం కదుపులో ఉన్నది ఆడపిల్ల లేక మగపిల్లాడా అని తెలుసుకునే స్థాయి నుండి పుట్టాల్సింది ఆడపిల్ల లేక మగపిల్లాడ అని నిర్ణయించుకునే స్థాయికి దిగజారుతుందని, అలాంటివి నిరోధించాడానికి పిసిపిఎన్డిటి చట్టం–1971 ని అమలులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఆడపిల్లలందరు రేపటి మీ భవిష్యత్తును భయంతో కాకుండా పరిణితి చెందిన మనస్సుతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని, సమాజంలో ఆడపిల్లలు, మగపిల్లలు ఇద్దరు సమానమే అనే సందేశాన్ని ఆశా, అంగన్ వాడి సిబ్బందితో పాటు అందరు వారి బాధ్యతగా అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, ఆడపిల్లలు ప్రతి పనిలో, అన్ని విభాగాలలో సమానంగా నిలుస్తున్నారని, వారి హక్కులను గౌరవించి వారికి సముచిత స్థానాన్ని కల్పించాలని సూచించారు. గతంలో భ్రూణహత్యలు అధికంగా ఉండేవని, కాని మారుతున్న పరిస్థితులు, కఠినమైన చట్టాల



**అంగన్వాడీ కార్యకర్తలకు బట్ట సంచులు అందిస్తున్న జడ్జి, కలెక్టర్**

అమలుతో ప్రజల్లో చైతన్యం వచ్చిందని, తల్లితండ్రులు, సమాజం ఆడపిల్ల పుట్టిందని బాధపడే స్థాయి నుండి ఆనందంగా ఉంటున్నప్పటికి, రెట్టింపు సంతోషం మెదిలే రేపటి రోజులు కూడా రావాలని అన్నారు. జిల్లాలోను అనిమియా ముక్త్ కరీంనగర్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మహిళల్లో రక్తహీనతను గుర్తించి వారికి సరైన సమయంలో సరైన వైద్యసహాయాన్ని అందించడంలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు ఆశా, అంగన్ వాడి లతో పాటు ఇతర అధికారులకు ఎంతో కృషిచేశారని వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. మహిళలు సరైన ఆరోగ్యాన్ని సాధించినప్పుడే అనుకున్న విజయాలను సునాయాసంగా సాధించగలుగుతారని అన్నారు. మహిళలతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాదికార సంస్థ కార్యదర్శి సుజయ్, పోలీస్ కమీషనర్ వి. సత్యనారాయణ, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ గరిమా ఆగర్వాల్, జడ్పి సిఈఓ ప్రియాంక, బాలల హక్కుల కమీషన్ రాష్ట్ర సభ్యురాలు శోభారాణి, బాలల హక్కుల కమిటి జిల్లా చైర్పర్సన్ దనలక్ష్మీ, జిల్లా వైద్యాధికారి జువేరియా, జిల్లా సంక్షేమాధికారి సబిత, డాక్టర్లు, ఆశా వర్కర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు చేపట్టాలి



**మాట్లాడుతున్న అంబటి బోజిరెడ్డి**

మొదటి పేజీ తరువాయి ..

మంగళవారం కరీంనగర్ లో ఉత్తర తెలంగాణ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడు అవార్డులు వచ్చినాయి అని పేపర్లలో వేయించుకొని గొప్పులు చెప్పుకోవడం సమంజసం కాదని.కరీంనగర్ ను ఎక్కడ చూసినా ఎక్కడ చెత్త అక్కడే ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్టు నిర్లక్ష్యంతో పడి ఉన్న డ్రైనేజీ లు స్మార్ట్ సిటీల కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్న అక్కడే పడి ఉన్న డ్రైనేజీ నిర్మాణాలు గిపోయాయి. ఏనుగు దున్నపోతుల ఉన్న దోమలు మనుషుల రక్తాన్ని పీల్చేస్తున్న ఏమాత్రం కూడా మున్సిపల్ కార్పొరేషన్ మార్కింగ్ అనేది చేయకుండా దోమల మందు కొట్టకుండా నిర్లక్ష్యం చేయడం పద్ధతి కాదని హెచ్చరించారు.వెంటనే పనులు చేయకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.రెండు రోజులలో మార్గింగ్ చేయడం తనకు చేతకాదు అంటే గనక ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పక్షాన మార్గింగ్ మిషన్ తీసుకొచ్చి దోమల మందు కొట్టిస్తామని ఆయన హెచ్చరించారు.వేలకు వేలు టాక్సీలు వేయించుకుంటు, ప్రజలను దోచుకుంటునారె కానీ ప్రజల ఆరోగ్యం పరిస్థితిలో బాగా లేనప్పుడు ఎక్కడి నుండి డబ్బులు కడతారని ఆలోచించాల్సిన బాధ్యత మీదని ఆయన మేయర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆరోపించారు.ఈ మీడియా సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారంనాడు పక్కా సమాచారంతో దాడులు జరిపి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.4కిలోల గంజాయిని పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ లోని రాంగర్ ప్రాంతంలో ఉంటున్న ల్యాదవ్ నవకాంత్ (19), గన్నేరువరం మండలం చొక్కారావుపల్లికి చెందిన అనాడి శివారెడ్డి (19)లు మంగళవారం నాడు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనీలో గల విద్యుత్ ట్రాస్మార్ వద్ద అదుపులోకి తీకున్నారు. వారి వద్ద నుండి 1.4కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్లు, హెరోండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం త్రీటౌన్ పోలీసుకు అప్పగించారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి జె విజయసారథి ఆధ్వర్యంలో జరిగిన ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, రవి కుమార్, ఎస్ఐలు సాంబమూర్తి, నర్సింహారావు, రఘుపతితో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు..